RNI NO .TGTEL/25/A4366

E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు గళం దినపత్రికలోపని

చేయుటకు నియోజక వర్గాల వారీగా

విలేకరులు కావలెను వాట్సప్ నెం:

9959812941- 9949356387


PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :18 శుక్రవారం,05 డిసెంబర్ 2025 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## ‘అమరావతి’ చట్టబద్ధతకు లైన్ క్లియర్..

చట్ట సవరణకు కేంద్ర న్యాయశాఖ ఆమోదం



2 లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఎం కీరవాణి సంగీత కచేరి


2 లో

## పెరుగుతున్న హ్యాకింగ్ బెడద..

ఏకంగా పోలీస్ కమిషనరేట్స్ వెబ్‌సైట్స్ హ్యాక్


2 లో

## మెట్రోలో జర్నలిస్టులకు ఫ్రీ జర్నీ కల్పించండి.. గవర్నర్‌కు వినతి


2 లో

## యథావిధిగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష.. స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ


2 లో

## మరోసారి పంజా విసిరిన ఏసీబీ..

భూరికార్డుల ఏడీ నివాసంలో సోదాలు

2 లో

## ఉద్యోగ నోటిఫికేషన్‌పై సీఎం రేవంత్ కీలక ప్రకటన


2 లో

# కిషన్ రెడ్డి ఒక బ్రోకర్

## : సామా రామ్మోహన్ రెడ్డి


2 లో

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ నేతలపై కాంగ్రెస్ నేత సామా రామ్మోహన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డి ఒక బ్రోకర్ మండిపడ్డారు. తెలంగాణలో కిషన్ రెడ్డి కిరికిరి రెడ్డిగా మారారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి పదే పదే అడ్డుపడుతున్నారు.. కేటీఆర్ మాట్లాడే చిట్టీలను చూసి కిషన్ రెడ్డి కాపీ కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఒకటే స్క్రిప్ట్‌ను కేటీఆర్, కిషన్ రెడ్డి జిరాక్స్ చేసి చదువుతున్నారని అన్నారు.రాష్ట్రానికి కిషన్ రెడ్డి తెచ్చింది ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో గాలిని కొనుక్కొని బతికే పరిస్థితి వచ్చింది.. తెలంగాణలో ఆ పరిస్థితి రాకూడదనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు.

# మహిళలకు జైషే ఉగ్రవాద సంస్థ ఆన్‌లైన్ జీహాద్ కోర్సు

## రూ.500 కొట్టి 5 వేల మంది చేరిక, ఫిదాయిన్ దాడులకు కుట్ర

పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ భారత భద్రతా సంస్థలను కలవరపెట్టే కొత్త వ్యూహాన్ని అమలు చేస్తోంది. జైష్ చీఫ్ మసూద్ అజార్ నేతృత్వంలో తాజాగా ప్రారంభించిన మహిళా వింగ్ ‘జమాత్ ఉల్ మోమినాత్’లో కొద్ది వారాల్లోనే 5,000 మందికి పైగా మహిళలను నియామకం చేశారు. ఈ విషయాన్ని నేరుగా మసూద్ అజార్‌యే సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. వీరిని ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి, తీవ్రవాద చర్యలకు శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి.

రూ. 500కే ఆన్‌లైన్ జీహాద్ కోర్సు..

మసూద్ అజార్ స్వయంగా సోషల్ మీడియా పోస్ట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. “కేవలం కొన్ని వారాల్లోనే 5,000 మందికి పైగా మహిళలు జమాత్ ఉల్ మోమినాత్‌లో చేరడం దేవుడి దయ. నియామకం అయిన వెంటనే వారి మనస్తత్వం మారి, జీవిత లక్ష్యాన్ని తెలుసుకున్నామని అనేక మంది సోదరీమణులు చెప్పారు” అని అజార్ పేర్కొన్నాడు. ఈ నియామకాలు అక్టోబర్ 8వ తేదీన జైష్ ప్రధాన కార్యాలయం మార్కజ్ ఉస్మాన్-ఓ-అలీ వద్ద ప్రారంభం అయ్యాయి. పాకిస్థాన్‌లోని బహవల్పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లి వంటి ప్రాంతాల నుంచి మహిళలను


2 లో

ఇందులో చేర్చుకున్నారు.

నిఘా వర్గాల సమాచారం ప్రకారం.. మహిళలను ఆన్‌లైన్ ద్వారా రిక్రూట్ చేసి, శిక్షణ ఇస్తున్నారు. ఈ ఆన్‌లైన్ తరగతులు 40 నిమిషాలు ఉంటాయని.. ప్రతి సభ్యురాలు రూ. 500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఐఎస్ఐఎస్, హమాస్, ఎల్‌టీటీఈ తరహాలో ఫిదాయిన్ (ఆత్మాహుతి) దాడులు నిర్వహించడానికి ఈ మహిళలతో ఉగ్రవాద బ్రిగేడ్‌లను ఏర్పాటు చేయడమే ఈ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం అని తెలుస్తోంది.



# ఎర్ర బస్సు ఎరుగని ప్రాంతంలో ఎయిర్ బస్సు దింపుతాం

- ఆదిలాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ నుంచి రూ.260 కోట్ల వరం
- స్వయం సహాయక సంఘాలకు భారీ ప్రోత్సాహం - మహిళా శక్తికి నూతన దశ
- రూ.200 కోట్ల రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన
- పోలీస్ క్వార్టర్స్, భరోసా కేంద్రంతో భద్రతా వ్యవస్థ బలోపేతం
- “ఎర్ర బస్సు ఎరుగని చోట ఎయిర్ బస్సు”
- ప్రాణహిత ప్రాజెక్టును మళ్లీ మోకాళ్లపై నిలబెట్టే సంకల్పం
- ఆదిలాబాద్‌కు వర్శిటీ - ప్రజాభిప్రాయంతోనే తుది నిర్ణయం: సీఎం రేవంత్

2 లో

ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల సందర్భంగా సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలో పర్యటించారు. ఆదిలాబాద్ కు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక శాసన సభ్యులు పాయల్ శంకర్, రాష్ట్రమంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ఎంపీ నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, గడ్డం వినోద్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి, మహిళా సంక్షేమం, విద్యా, భద్రతా రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు, మొత్తం రూ.260.45 కోట్ల నిధులను కేటాయించారు.

## రవీంద్రభారతీలో ఏస్పీ బాలు విగ్రహం..

మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు


2 లో

ప్రజాపాలన రెండేళ్ల సంబరాలను దృష్టి మళ్లించేందుకు ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వలన దేశ రాజధాని ఢిల్లీ పరిస్థితి చూస్తే బాధేస్తుందని చెప్పారు.

## ‘అఖండ-2’ మూవీ విడుదలను ఆపండి..

మద్రాసు హైకోర్టు సంచలన ఆదేశాలు



2 లో

యువరత్న నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ చిత్రం ‘అఖండ-2’ విడుదలపై మద్రాస్ హైకోర్టు బ్రేక్ వేసింది. నేడు ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా, కోర్టు స్టే విధించడంతో బాలయ్య అభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సైకో కిల్లర్.. అందంపై ద్వేషంతో కొడుకు సహా నలుగురిని చంపిన మహిళ అరెస్ట్..

విచారణలో షాకింగ్ విషయాలు


2 లో

అందమైన అమ్మాయిల పట్ల ద్వేషంతో హంతకురాలిగా మారింది ఓ యువతి. మామూలు హంతకురాలు కాదు.. సైకో కిల్లర్ అవతారమెత్తింది. హర్యానాలో నలుగురు పిల్లలను చంపిన పానిపట్‌కు చెందిన సైకో కిల్లర్ మహిళ చేసిన దారుణాలు తెలిస్తే నమ్మడం కష్టం. కానీ, ఆమెను అరెస్టు చేసి విచారించిన తర్వాత పోలీసులు చెప్పిన విషయాలు దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. ఆ మహిళ అందంగా కనిపించే అమ్మాయిలను లక్ష్యంగా చేసుకునేదని పానిపట్ ఎస్పీ భూపేంద్ర సింగ్ వివరాలు వెల్లడించారు. 2023లో కూడా ఈ మహిళ ఇద్దరు అమ్మాయిలను చంపింది. తరువాత, అనుమానం రాకుండా ఉండటానికి, ఆమె తన కొడుకును కూడా చంపింది. ఇప్పుడు నాల్గవ బిడ్డను చంపిన తర్వాత ఆమెను పట్టుకున్నారు. ఏ అమ్మాయి కూడా తన కంటే అందంగా ఎదగకూడదని ఆ మహిళ మనసులో ఉందని ఎస్పీ వివరించారు. అందుకే ఆమె అమ్మాయిలను చంపింది.

## మేం అధికారంలోకి వచ్చాక ఆ భూములను వెనక్కి తీసుకుంటాం.. పారిశ్రామిక వేత్తలకు కేటీఆర్ హెచ్చరిక..!


2 లో

నాడు పరిశ్రమలకు రాయతీపై విలువైన భూములు కేటాయించారు.. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఇపుడు భారీగా పెరిగాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తాజాగా కుత్బుల్లాపూర్‌లో పర్యటిస్తున్న ఆయన మీడియాతో మాట్లాడారు. జీడిమెట్ల ప్రాంతంలోని పారిశ్రామిక వాడలో 75 వేల కోట్ల వరకు విలువ చేసే భూములు ఉన్నాయి.. రెండేళ్లలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టలేదన్నారు. ఇండ్లు కట్టవచ్చు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కట్టవచ్చు%ా% కానీ, ఇవేవీ చేయరట.. శ్మశాన వాటికలకు కూడా స్థలం లేదు.. కాలుష్యాన్ని నివారించాలని అనడంలో ఎవరికీ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. మార్కెట్ ధరకు కూడా కాదు%ా% రిజిస్ట్రేషన్ ధరలో 30 శాతం ఇచ్చి ఏమైనా చేసుకోవచ్చు అని ప్రభుత్వం అంటోంది.. ప్రైవేట్ వ్యక్తుల జేబులు నిండాలని కాదన్నారు. ఐదు లక్షల కోట్ల కుంభకోణంపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయించిందని.. ప్రజల ఆస్తిని సరైన పద్ధతిలో వినియోగించండన్నారు. ప్రజల కోసం వినియోగించండి, గ్రీన్ ఇండస్ట్రీస్ పెట్టండని పిలుపునిచ్చారు.

# రవీంద్రభారతీలో ఏస్పీ బాలు విగ్రహం..

## మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్‌కి రావొద్దన్న ఉద్దేశ్యంతో హిల్ట్ పాలసీ తీసుకొస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ప్రజా పాలనలో వికాసం దిశగా తెలంగాణ ముందుకు పోతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సామెత రూపంలో దేవుళ్ళ గురించి మాట్లాడితే మత రాజకీయం చేయడం తగదని వెల్లడించారు.

కుల, మతం పేరిట రాజకీయాలను ప్రజలు జీర్ణించుకోలేరని చెప్పారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు తాము తాపత్రయ పడుతున్నామని అన్నారు. ప్రభుత్వం దూర దృష్టితో పనిచేస్తోందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందని అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇన్ అండ్ ఔటర్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టినపుడూ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యాలతో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని తేలిపోయిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో విచ్చలవిడితనంగా దోపిడీ జరిగిందని ఆరోపించారు.

ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం విగ్రహం విషయంలో కుల, మతం పేరిట రాజకీయం సబబు కాదని అన్నారు. ఎస్పీబీ దేశం గర్వించదగ్గ గాయకుడని అన్నారు. కళాకారులు, సాహిత్యకారులకు కుల మతాలను ఆపాదించడం తగదని చెప్పారు.

# 'అమరావతి' చట్టబద్ధతకు లైన్ క్లియర్..

## చట్ట సవరణకు కేంద్ర న్యాయశాఖ ఆమోదం

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి అధికారికంగా చట్టబద్ధత కల్పించే ప్రక్రియ శరవేగంగా కొనసాగుతోంది. ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 5(2)ను సవరించి, అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తును ప్రారంభించింది. తాజాగా కేంద్ర న్యాయ శాఖ ఈ సవరణ బిల్లుకు ఇప్పటికే ఆమోదం కూడా తెలిపింది. అనంతరం ఆ బిల్లు కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదించి ఇదే నెలలో పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని కేంద్ర వర్గాలు తెలిపాయి. పార్లమెంటు ఆమోదం పొందిన వెంటనే, అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. దీంతో దాదాపు ఐదేళ్లుగా స్తంభించిపోయిన అమరావతి రాజధాని చట్టబద్ధత వివాదానికి ఎండ్ కార్డు పడనుంది.

కాగా, 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన మూడు రాజధానుల బిల్లును ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో, అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్య పక్షమైన టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ఈ అంశాన్ని ప్రధాని నరేంద్ర మోదీతో పలుమార్లు చర్చించడం కూడా ఈ ప్రక్రియలో వేగం పుంజుకున్నట్లుగా తెలుస్తోంది. అమరావతి రైతుల సుదీర్ఘ పోరాటంతో రాజధాని చట్టబద్ధతకు అడుగులు పడుతున్న వేళ ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 'అఖండ-2' మూవీ విడుదలను ఆపండి..

## మద్రాసు హైకోర్టు సంచలన ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

అయితే, మూవీ విడుదలకు బ్రేక్ పడటానికి ఈరోస్ ఇంటర్నేషనల్ మీడియా లిమిటెడ్, 14 రీల్స్ ప్లస్ ఎల్ఎల్‌పీ మధ్య జరుగుతున్న ఆర్థిక వివాదమే ప్రధాన కారణం.

కాగా, గతంలో జరిగిన ఆర్బిట్రేషన్ కేసులో ఈరోస్ సంస్థ గెలిచింది. 14 రీల్స్ ప్లస్ ఎల్ఎల్‌పీపై సుమారు రూ.28 కోట్లు చెల్లించాలని ఆర్బిట్రేషన్ అవార్డు ఇచ్చింది. కానీ, ఆ సంస్థ నిర్మాతలు ఇంకా తమకు నగదు చెల్లించలేదని ఈరోస్ ఆరోపిస్తూ కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే 'అఖండ-2' సినిమాను ఎటువంటి రూపంలోనూ విడుదల చేయొద్దని, థియేటర్లు, ఓటీటీ, సాటిలైట్ హక్కులు, డిస్ట్రిబ్యూషన్ కూడా నిషేధిస్తూ మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ నిషేధం అమలులో ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, మూవీ రిలీజ్ విషయంలో 14 రీల్స్ ప్లస్ ఎంటర్‌టైన్‌మెంట్, మూవీ టీమ్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఎం కీరవాణి సంగీత కచేరి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తన సంగీత కచేరితో అలరించనున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8న ప్రారంభమయ్యే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనే ప్రపంచ ప్రతినిధులకు భిన్న సాంస్కృతిక, కళారూపాలు అతిథులను అలరించనున్నాయి. ఈ సమ్మిట్‌లో 90 నిమిషాల పాటు కీరవాణి ప్రత్యేక సంగీత కచేరి ఉంటుంది. ప్రముఖ వీణా విద్యాంసురాలు పి.జయలక్ష్మీ వీణా కార్యక్రమం, కళా కృష్ణ ఆధ్వర్యంలో పేరణి నాట్యం అతిథులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు సామల వేణు తన ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు.

వీటితో తెలంగాణ సంప్రదాయ కళా రూపాలు సందడి చేయనున్నాయి. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి కళలను ప్రతిబింబేలా కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడి, ఒగ్గు డోలు, మహిళల డప్పులు, పేరణి నృత్యం, బోనాల కోలాటం వంటి ప్రజా కళారూపాలతో అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించనున్నారు. డిసెంబర్ 10 నుంచి 13 తేదీ వరకు ఈ వేడుకలను ప్రజలందరూ చూసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నాలుగు రోజులు రోజంతా మ్యూజికల్ ఆర్కెస్ట్రా నిర్వహిస్తారు.

# పెరుగుతున్న హ్యాకింగ్ బెడద..

## ఏకంగా పోలీస్ కమిషనరేట్స్ వెబ్‌సైట్స్ హ్యాక్

తెలంగాణలో హ్యాకింగ్ బెడద రోజు రోజుకూ పెరుగుతోంది. తాజాగా ఏకంగా పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్‌ను హ్యాక్ చేశారు. సైబరాబాద్, రాచకొండ పోలీస్ వెబ్‌సైట్‌లు పది రోజులుగా పని చేయడం లేదు. ఇటీవల హై కోర్టు వెబ్‌సైట్ హ్యాక్ తరువాత పోలీసుల వెబ్‌సైట్‌ను హ్యాక్ చేశారు కేటుగాళ్లు.. సైట్‌లోని లింక్‌లు ఓపెన్ చేస్తుంటే బెట్టింగ్ సైట్‌లకు రీ-డైరెక్ట్ అవుతోంది. దీంతో ఐటీ విభాగం సర్వర్లు డౌన్ చేసింది. వెబ్‌సైట్‌లు పని చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు వెబ్‌సైట్‌లతో పాటు ప్రభుత్వ కీలక వెబ్‌సైట్‌లను ఎన్ఐసి నిర్వహిస్తోంది. హ్యాకింగ్ ముఠాలపై సైబర్ క్రైమ్ పోలీసులతో ఎన్ఐసి బృందం సమన్వయం చేస్తోంది.

ఇదిలా ఉండగా.. ఇటీవల సైబర్ నేరగాళ్లు తెలంగాణ హైకోర్టుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తున్న క్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ ఓపెన్ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులను ఆశ్రయించారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులు బీడీజీ స్లాట్ అనే బెట్టింగ్ సైట్ ఓపెన్ అవుతోంది అంటూ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెల 11వ తేదీన ఈ సంఘటన చోటుచేసుకుంది. 11వ తేదీనే హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెబ్‌సైట్ హ్యాక్ చేసిన వారిని కనుక్కునే పనిలో పడ్డారు. వెబ్‌సైట్‌లోని సమస్యను క్లియర్ చేశారు. తెలంగాణ హైకోర్టుకు చెందిన ఈ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రతీ కేసుకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంటాయి. హ్యాకర్లు ఏకంగా ఈ సైట్‌నే హ్యాక్ చేశారు.

# మేం అధికారంలోకి వచ్చాక ఆ భూములను వెనక్కి తీసుకుంటాం.. పారిశ్రామిక వేత్తలకు కేటీఆర్ హెచ్చరిక..!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఇచ్చే ఆషాఢ సేల్ లాంటి ఆఫర్ ను చూసి పారిశ్రామిక వేత్తలు మోసపోవద్దని.. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత వెనక్కు తీసుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. "చట్టం తీసుకొచ్చి చర్యలు తీసుకుంటాం.. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగం కావద్దని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాం.. ఫ్యూచర్ సిటీ పేరిట అక్కడ, హిల్ట్ పేరిట ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు.. కోకాపేటలో వందల కోట్లు%ొ% జీడిమెట్ల ప్రాంతంలో కోటి రూపాయలు అంటే ఎలా? గజం 4000 రూపాయల చొప్పున కార్మికులకు ఇవ్వండి.. రేవంత్ రెడ్డి%ొ% అవినీతి అనకొండ.. ఢిల్లీకి మూటలు పంపేందుకు, దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారు.. బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోబోదు.. హైదరాబాద్ లో అందరికీ అవగాహన కల్పిస్తాం%ొ% సమావేశాలు పెడతాం, న్యాయస్థానాల్లో పోరాడతాం .. రౌండ్ టేబుల్ సమావేశాలు, అఖిల పక్ష సమావేశాలు పెడతాం.. నిజ నిర్ధారణతో పాటు ధర నిర్ధారణ చేస్తాం.. గ్రిడ్ పాలసీలో ఐటీ పరిశ్రమలు పెట్టమని చెప్పాం%ొ% దాన్ని ఎలా తప్పు పడతారు.. హిల్ట్ పాలసీలో మల్టీ పర్పస్ అంటున్నారు.. ఓఆర్ఆర్ కేవలం లీజుకు ఇస్తే రేవంత్ రెడ్డి నాడు ఏమన్నారు?.. ఇవాళ ఐదు లక్షల కోట్ల విలువైన భూములను శాశ్వతంగా రాసిస్తున్నారు.. ఎవరి ప్రయోజనాల కోసం ఈ భూములను ధారాదత్తం చేస్తున్నారు?.. భూములను ప్రజలు, కార్మికుల కోసం ఉపయోగించుకోండి.. హైదరాబాద్ లో లక్షల మంది ఇండ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు.. వారికి ఇండ్లు కట్టించి ఇవ్వండి.. పారిశ్రామిక వేత్తలకు ధారాదత్తం చేస్తామంటే ఎలా?.. హైడ్రా పేరిట పేదల గుడిసెలు తొలగిస్తున్నారు పెద్దవాళ్ళకు మాత్రం ధారాదత్తం చేస్తున్నారు.. హిల్ట్ పాలసీ బయటకు ఎలా వచ్చిందని ప్రభుత్వం గింగిరాలు తిరుగుతోంది.. దోపిడీ జరుగుతుంటే ఎవరో తెలంగాణ బిడ్డ సమాచారం ఇచ్చారు.. హిల్ట్ భూముల విషయంలో ఇది ఆరంభం మాత్రమే%ొ% పోరాటం ఇంకా కొనసాగిస్తాంకార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేస్తాం.." అని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

# కిషన్ రెడ్డి ఒక బ్రోకర్: సామా రామ్మోహన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌ను కూడా ఢిల్లీగా మార్చాలని కిషన్ రెడ్డి, కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కిషన్ రెడ్డి గాలికి మాట్లాడతా అంటే ఒప్పుకునేది లేదు.. మహేశ్వర్ రెడ్డికి చిట్టీలు అందించేది ఎవరో తెలియదా? అని అన్నారు.

హిల్ట్ పాలసీ కింద ఉన్నవి ప్రయివేట్ భూములు.. ప్రయివేట్ ఓనర్ల నిరుపయోగమైన భూములపై వాలంటరీగా వెసులుబాటు ఇస్తే కేటీఆర్‌కి నొప్పి ఏంటి?.. హిల్ట్ పాలసీలో ప్రభుత్వ భూమి లేదు.. దేవాలయాలపై జీఎస్టీ వేస్తే బీజేపీ నాయకులు మౌనంగా ఉంటారా? అని ప్రశ్నించారు. తెలంగాణ దేవాలయాలపై వేసిన జీఎస్టీ తగ్గించే దాకా పోరాడడానికి కిషన్ రెడ్డి వస్తాడా? అని అడిగారు. బీజేపీ నాయకులకు నరేంద్ర మోడీ ఒక్కడే దేవుడు.. నిజమైన హిందువులకు ముక్కోటి దేవుళ్ళు ఉన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే మాట అన్నారని వివరణ ఇచ్చారు.

# మహిళలకు జైషే ఉగ్రవాద సంస్థ ఆన్‌లైన్ జీహాద్ కోర్సు

## రూ.500 కొట్టి 5 వేల మంది చేరిక, ఫిదాయిన్ దాడులకు కుట్ర

మొదటి పేజీ తరువాయి

అయితే జమాత్ ఉల్ మోమినాత్ విభాగానికి మసూద్ అజార్ సోదరి సాదియా నాయకత్వం వహిస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో సాదియా భర్త యూసుఫ్ అజార్ మృతి చెందాడు.

ఈ వింగ్‌లో కీలకమైన మరో మహిళా కూడా ఉంది. ఆమె మరెవరో కాదు పుల్వామా దాడి సూత్రధారి ఉమర్ ఫరూక్ భార్య అఫిరా. ఎన్‌కౌంటర్‌లో ఫరూక్ మరణించిన తర్వాత ఆమె ఈ విభాగంలో చేరింది. ఈ మహిళా వింగ్‌లో చేరిన సభ్యులకు పురుషుల తరహాలోనే 'దౌరా-ఎ-తస్కియా' అనే ఇండక్షన్ కోర్సులో శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణ మార్కజ్ ఉస్మాన్-ఓ-అలీ వద్ద జరుగుతుంది. ఈ బ్రిగేడ్‌లో చేరే మహిళలు తమ భర్తలు లేదా అత్యంత దగ్గరి కుటుంబ సభ్యులు తప్ప, ఇతర "సంబంధం లేని పురుషులతో ఫోన్ లేదా మెసెంజర్ ద్వారా మాట్లాడకూడదు" అనే కఠిన నియమాన్ని అజార్ విధించాడు.

గత నెలలోఢిల్లీ కారు పేలుడు ఘటనలో 13 మందిమరణించిన తర్వాత.. ఈ జమాత్ ఉల్ మోమినాత్ పేరు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ సమీపంలోని ఫరీదాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాలు పట్టుబడిన కేసులో అరెస్టు అయిన డా. షహీన్ సయీద్ అనే వ్యక్తికి ఈ జైష్ మహిళా వింగ్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ పరిణామాలు భారత భద్రతా దళాలకు పెను సవాల్‌గా మారాయి.

# సైకో కిల్లర్.. అందంపై ద్వేషంతో కొడుకు సహా నలుగురిని చంపిన మహిళ అరెస్ట్.. విచారణలో షాకింగ్ విషయాలు

మొదటి పేజీ తరువాయి

ఆ మహిళ అరెస్టు తర్వాత, పానిపట్ ఏస్పీ విచారణలో తాను వెల్లడించిన విషయాలను తెలియజేశారు. పోలీసుల ప్రకారం.. ఆమె అందమైన అమ్మాయిలను లక్ష్యంగా చేసుకుంది. ఆమె తన బంధువులు, కుటుంబంలోని అమ్మాయిలను హత్య చేసేది. ఆమెకు సైకో కిల్లర్ మనస్తత్వం ఉంది. ఆమెకు అందమైన అమ్మాయిలంటే ద్వేషం. ఆమె తన సొంత కొడుకును కూడా హత్య చేసింది. మొదట, ఆమె ఇద్దరు అమ్మాయిలను చంపింది. తరువాత, అనుమానం రాకుండా ఉండటానికి, ఆమె తన కొడుకును కూడా చంపింది.

హర్యానా సైకో కిల్లర్ ఎలా పట్టుబడింది..?

6 ఏళ్ల బాలిక నీటి తొట్టిలో మునిగి చనిపోయే అవకాశం లేకపోవడంతో అనుమానం వచ్చి ఆమెను పట్టుకున్నామని ఎస్పీ వివరించారు. రెండవ గేటు బయటి నుంచి లాక్ చేయబడింది. ఎవరో ఆ అమ్మాయిని గదిలోకి తీసుకెళ్లి హత్య చేశారని స్పష్టంగా అర్థమైందని చెప్పారు. ఏ అందమైన అమ్మాయినైనా చూస్తే ఈ మహిళ పిచ్చెక్కినట్టుగా ప్రవర్తిసుందని చెప్పారు. పైగా ఆమె చాలా తెలివైనది. కానీ, అందమైన అమ్మాయిలంటే ఆమెకు చిరాకు కలిగిస్తుందట.

నాకంటే ఎవరూ అందంగా ఎదగకూడదు%ొ

%పానిపట్‌లోని భవద్ గ్రామానికి చెందిన నవీన్ భార్య పూనమ్ 2023లో తన వదిన కుమార్తెను, తన సొంత కొడుకును హత్య చేసిందని పానిపట్ ఎస్పీ భూపేంద్ర సింగ్ తెలిపారు. ఆగస్టు 2025లో ఆ మహిళ సివా గ్రామంలో కూడా ఒక బాలికను హత్య చేసిందని, ఇప్పుడు ఆమె 6 ఏళ్ల బాలికను హత్య చేసిందని, ఆ తర్వాత ఆమెను అరెస్టు చేశారని తెలిపారు. ఆమె తనకంటే ఎవరూ అందంగా ఉండకూడదు. ఎదగకూడదని ఆమె ఈ దారుణాలకు పాల్పడిందని పోలీసులు చెప్పారు. పట్టుబడకుండా ఉండటానికి, ఆమె తన సొంత కొడుకును కూడా చంపేసింది. ఆ మహిళకు ఇద్దరు కుమారులు ఉన్నారని, వారిలో ఒకరిని ఆమె హత్య చేసిందని ఎస్పీ పేర్కొన్నారు. ఆ మహిళ పెద్దగా చదువుకోలేదని ఎస్పీ వివరించారు.

# యథావిధిగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష.. స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

రాష్ట్రంలో డిసెంబర్ 14న జరగనున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో ఈ నెల 14న నిర్ణీత సమయానికి పరీక్ష జరుగుతుందనే విషయం స్పష్టమైంది. అయితే, అదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలు జరుగుతుండటంతో అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తుతాయని, అందుకే పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే వారి పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. పరీక్షపై స్టే ఇవ్వడానికి నిరాకరించిన న్యాయస్థానం, పిటిషనర్ల సమస్యను మాత్రం పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఆదేశించింది. అదేవిధంగా పిటిషనర్లు తమ అభ్యంతరాలతో కూడిన వినతిపత్రాన్ని నేరుగా రిక్రూట్‌మెంట్ బోర్డుకు సమర్పించాలని పేర్కొంది. ఆ విజ్ఞప్తిని బోర్డు తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి అని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# మెట్రోలో జర్నలిస్టులకు ఫ్రీ జర్నీ కల్పించండి.. గవర్నర్‌కు వినతి

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్రిడికేషన్లు, హెల్త్‌కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ కోరింది. గురువారం ఆ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి ప్రమోద్‌కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం లోకభవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. జర్నలిస్టుల అక్రిడికేషన్ల ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్, వెబ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరింది. ఆరోగ్య బీమా అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని, అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్‌కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని యూనియన్ నేతలు కోరారు. అలాగే రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలు ఏళ్ల తరబడి కొలిక్కిరాకపోవడం వల్ల సొంతింటి కల నెరవేరడం లేదని, ఈ విషయంలో సత్వర నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

మెట్రోలో ఫ్రీ జర్నీ కల్పించండి

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రో రైల్‌లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని గవర్నర్‌ను డబ్ల్యూజేఐ నేతలు కోరారు. జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్‌ప్యానల్‌మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్ కార్డు పెంచాలని కోరారు.

# మరోసారి పంజా విసిరిన ఏసీబీ.. భూరికార్డుల ఏడీ నివాసంలో సోదాలు

హైదరాబాద్ నగర శివార్లలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఎకరం భూమి రూ.కోట్లలో అమ్ముడవుతుండటంతో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో అధికారులు అడ్డగోలుగా అక్రమార్కులతో చేతులు కలిపి విచ్చలవిడిగా కబ్జాలకు సహకరిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీపం ఉన్నప్పుడు ఇళ్లు చక్కబెట్టుకోవాలన్నట్లుగా వారి వ్యవహారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం అవినీతి నిరోధక శాఖ అధికారులు రంగారెడ్డి జిల్లా భూ రికార్డుల ఏడీ శ్రీనివాస్ నివాసంలో సోదాలు చేపట్టారు. అదేవిధంగా ఏకకాలంలో రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంతో పాటు రాయదుర్గం మై హోమ్ భుజలో, ఆయన సన్నిహితులు, బంధువుల ఇండ్లలో కూడా రైడ్‌లు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున అక్రమాస్తులు గుర్తించినట్లుగా తెలుస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో రైస్‌మిల్లు, పలుచోట్ల షెల్ కంపెనీల పేరుతో ఏడీ శ్రీనివాస్ వ్యాపారాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# ఉద్యోగ నోటిఫికేషన్‌పై సీఎం రేవంత్ కీలక ప్రకటన

అక్రమ సొమ్ముతో కల్వకుంట్ల కుటుంబంలో పైసల పంచాయితీ కొనసాగుతోందని.. ప్రజల సొమ్ము తిన్నవాడేవడు బాగుపడలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్‌ను అన్ని విధాల ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఎర్ర బస్సు కూడా రాని ఆదిలాబాద్‌కు ఏడాదిలోలే ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభం చేస్తామన్నారు. త్వరలో ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఆదిలాబాద్‌లో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, చనక కోరట ప్రాజెక్టును రానున్న కొద్దీ రోజుల్లోనే ప్రారంభిస్తామన్నారు.

గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరికి న్యాయం జరగలేదన్నారు. అదేవిధంగా తెలంగాణలో త్వరలో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేస్తామని ప్రకటించారు. పంచాయతీల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని.. ఎన్నికల్లో అడ్డంగా ఖర్చుపెట్టి ఇబ్బందుల పాలు కావద్దన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తాను రెండేళ్లలో ఎప్పుడు కూడా సెలవు తీసుకోలేదని.. ఒక గంట కూడా సెలవు తీసుకోకుండా ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నానన్నారు. చిన్న వయసులోనే అన్ని పదవులు కందిపుచ్చుకొని ఈ స్థాయికి రావడం తెలంగాణ ప్రజలు ఆశీర్వాదమే అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి వైపు వెళుతున్నామని పేర్కొన్నారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మమ్మల్ని సచివాలయానికి కూడా రానివ్వలేదన్నారు.

# ఎర్ర బస్సు ఎరుగని ప్రాంతంలో ఎయిర్ బస్సు దింపుతాం

మొదటి పేజీ తరువాయి

మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డుల సమగ్ర అభివృద్ధికి రూ.18.70 కోట్లతో శంకుస్థాపన జరిపారు. ఇందిరా మహిళా శక్తి క్రింద స్వయం సహాయక మహిళా సంఘాలతో కలిసి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడానికి రూ.1.75 కోట్లు కేటాయించారు. అలాగే 160 స్వయం సహాయక మహిళా సంఘాలకు రుణాలుగా రూ.19.69 కోట్లను మంజూరు చేశారు. పట్టణ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లతో శంకుస్థాపన జరిగింది. అదనంగా, మహాలక్ష్మి వాడ, విద్యానగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, ఆధునికీకరణకు రూ.2 కోట్లు కేటాయించబడ్డాయి.

పట్టణ భద్రతను బలోపేతం చేయడానికి కూడా సీఎం చర్యలు తీసుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని సంజయ్ నగర్‌లో 18 పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి రూ.11.93 కోట్లు, 3 ఇంటెలిజెన్స్ విభాగం క్వార్టర్స్‌కు రూ.2.6 కోట్లు, భరోసా కేంద్రం ఏర్పాటు కోసం రూ.2 కోట్లు కేటాయించారు. పట్టణ అభివృద్ధికి కీలకమైన అంశం స్థిరమైన విద్యుత్ సరఫరా, అందులో భాగంగా టీజీఎస్పీడీసీఎల్ ద్వారా కొత్త కలెక్టరేట్ సమీపంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.231.24 లక్షలు కేటాయించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఎన్నికలు అయ్యాక ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యమన్నారు. 2ఏళ్ల లో ఒక్క రోజైనా సెలవు తీసుకున్నానా అని ఆయన వ్యాఖ్యానించారు. చిన్న వయస్సులోనే అన్ని అవకాశాలు ఇచ్చారని, నిరంతరం శ్రమ చేస్తూనే ఉన్నానన్నారు సీఎం రేవంత్. దేవుడి సంకల్పం ఉంటే అన్ని సాధిస్తామని, తెలంగాణ రాష్టానికి సీఎం గా రెండేళ్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా పాలన సాగిందని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని, బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ నగేష్ లను సభ వేదిక పైన మాట్లాడించామన్నారు. ఎందుకు అంటే మా లాగే వారిని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, గతంలో ప్రతిపక్షం వాళ్ళను సంచివాలయంకు రానివ్వలేదు, ఇపుడు అలాంటి లేదు ఉండదని ఆయన వెల్లడించారు.

తల్లి సోనియా ఆశీస్సులు తీసుకొని వచ్చానని, వంద దేశాలకు ఆతిథ్యం ఇస్తుండగా అందరిని కలసి ఆహ్వానించడం జరిగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయం ఉండాలి కదా.. ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్టు ఉండాలి గా ఎయిర్ పోర్టు ఉండాలి అని ఆలోచించామన్నారు. నేను కాంగ్రెస్ పార్టీ అయి ఉండ వచ్చు.. ఏడాది లోపు ఎయిర్ పోర్టు పనులు ప్రారంభిస్తాం.. ఎర్ర బస్సు ఎరుగని ప్రాంతం లో ఎయిర్ బస్సు దింపు తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రేమ్ సాగర్ రావ్ సహకారంతో దళిత గిరిజన దండోరా నిర్వహించామని, ఇంద్ర వెల్లి పోరాట స్పూర్తి అమరుల కుటుంబాలు ఆదుకున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని ఆయన హామీ ఇచ్చారు.

అంతేకాకుండా.. రాబోయే రెండు నెలల్లో ఇక్కడి కే వస్తా.. రోజు అంతా సమీక్ష చేస్తా. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తా. కేసీఆర్ ప్రాణహిత ను కాలగర్భం లో కలిపాడు. పేరు ఊరు మార్చాడు.. కాళేశ్వరం కడితే మూడేళ్ల లో కూలే శ్వరం అయింది. తరలిపోయి కరీంనగర్ జిల్లా లో కట్టారు. లక్ష కోట్లు గోదావరి పాలు అయ్యాయి. అక్రమం చేస్తే ప్రస్తుతం ఆ కుటుంబం పరిస్థితి ఏందో చూడండి. వాళ్ళ ఇంట్లో పైసల పంచాయితీ తప్పా మరోటి లేదు. ప్రాణహిత కు టెండర్లు పిలిచాము. తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత ప్రాజెక్టు ను కట్టి తీరుతాం. ప్రారంభోత్సవానికి నేనే వస్తా. బీజేపీ నేతల సహకారం తీసుకుంటా. మూత పడిన సిమెంట్ పరిశ్రమలు మళ్ళీ ప్రారంభించేందుకు కృషి చేస్తా. ఆదిలాబాద్ ను వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దుతా. ఎడ్యుకేషన్ ,ఇరిగేషన్ కమ్యూనికేషన్ ,ఎక్కడ ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. ఆ లక్ష్యం తో పనిచేస్తాం అభివృద్ధి చేస్తా ము. ఖమ్మం కు వర్సిటీ ఇచ్చాము.

ఆదిలాబాద్ కు వర్సిటీ ఇస్తాం. అంతా కలిసి ఓ నిర్ణయంకు రండి. ఇంద్రవెల్లిలో వర్సిటీ కడితే బాగుటుంది.. ఇంద్రవెల్లి లేదా కొమురం భీం పేరుతో వర్సిటీ పెడితే బాగుంటుంది. నిర్ణయం మీరు తీసుకోండి అనుమతి ఇస్తాం.. వర్సిటీ కి స్థలం ఎక్కడో మీరే నిర్ణ యించండి అని.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులకు సీఎం సూచించారు. ఇదే కాకుండా.. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌కు కావాలి.. ఎన్నికల కోసం అని తిరగకండి.. మంచిగా చదవండి.. ఉద్యోగాలు సాధించాలి అని నిరుద్యోగులకు సీఎం కీలక సూచన చేశారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు



స్టేషన్ ఘన్‌పూర్,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టి కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.గురువారం మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బిజెపి,బిఎస్పీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పురమాని కోమల ఐలోని ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు పురమాని రజాక్ యాదవ్,గ్రామస్తులు అశోక్ రెడ్డి,కోల హరికృష్ణ,లద్దునూరి రాజు,గాదె ప్రభాకర్,గాదె అఖిల్,లద్దనూరి సునీల్,జినుక ప్రదీప్,శివ,అరిశల తిరుపతి,పులి భాస్కర్,గాదె ప్రేమ్ కుమార్,కోటె రమేష్,ముద్రాల రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ రవాణా అభివృద్ధికి కేంద్రం మరిన్ని నిధులు కేటాయించాలి-వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



న్యూ ఢిల్లీ/వరంగల్ ,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మరిన్ని నిధులు కేటాయించాలంటూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు.రవాణా విస్తరణ,రోడ్డు భద్రత,జాతీయ రహదారులపై పెరుగుతున్న ప్రమాదాల నియంత్రణకు కేంద్రం పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా ఆమె అడిగిన ప్రశ్నకు కేంద్ర రహదారులు & రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి లోక్‌సభలో సమాధానం ఇచ్చారు.

### పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ విస్తరణపై కేంద్రం చర్యలు

దేశవ్యాప్తంగా బస్సు సేవలు,రూట్ల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్నప్పటికీ,మెట్రో వంటి ప్రధాన పట్టణ రవాణా ప్రాజెక్టులకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందని మంత్రి తెలిపారు.ప్రస్తుతం దేశంలో 25 నగరాల్లో 1,083 కిలోమీటర్ల మెట్రో మార్గాలు నడుస్తున్నాయని,వాటిలో హైదరాబాద్ మెట్రో కూడా ఉందని తెలిపారు.అలాగే 2023 ఆగస్టులో ప్రారంభించిన పిఎం-ఈ-బస్ సేవ పథకం ద్వారా రూ.20,000 కోట్లతో 10,000 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇచ్చినట్లు గడ్కరి వెల్లడించారు.ఇప్పటికే 106 నగరాలకు 9,360 ఈ-బస్సులు మంజూరు అయినట్లు చెప్పారు.దీని ద్వారా వరంగల్ నగర రవాణా సేవలు కూడా మరింత మెరుగయ్యే అవకాశముందని అన్నారు.

### సిఆర్ఐఎఫ్ కింద తెలంగాణకు భారీ నిధులు

సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద తెలంగాణకు గత నాలుగేళ్లలో కేటాయించిన నిధుల వివరాలను మంత్రి వెల్లడించారు.2022-23 కేటాయింపు రూ.304.27 కోట్లు విడుదల రూ.275.89 కోట్లు,2023-24 కేటాయింపు రూ.335.09 కోట్లు విడుదల-రూ.366.38 కోట్లు,2024-25 కేటాయింపు-రూ.335.58 కోట్లు విడుదల-రూ.335.59 కోట్లు,2025-26 (అక్టోబర్ 31 వరకు)కేటాయింపు,రూ.367.17 కోట్లు విడుదల-రూ.344.49 కోట్లు.కొన్ని సంవత్సరాల్లో విడుదలలు కేటాయింపుల కంటే ఎక్కువగా ఉండటానికి పాత బకాయిల సర్దుబాటే కారణమని మంత్రి స్పష్టం చేశారు.ఈ నిధులు తెలంగాణలో రహదారుల సంరక్షణకు,వరంగల్ వంటి ప్రాంతాల కనెక్టివిటీకి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

### ప్రమాదాల నియంత్రణకు అత్యాధునిక ఎటిఎంఎస్

జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణకు ఎన్హెచ్ఎఐ అత్యాధునిక ఎటిఎంఎస్(ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.దీనిలో భాగంగా:24x7 సీసీ టీవీ నిఘా,ఎఎన్పిఆర్ కెమెరాల ద్వారా వాహనాల గుర్తింపు,ఓవర్ స్పీడ్,డ్రంక్ డ్రైవింగ్,ఓవర్ లోడింగ్‌పై ప్రత్యేక దాడులు,డ్రైవర్లకు ఆరోగ్య శిబిరాలు,సోషల్ మీడియా ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని వెల్లడించారు.

### ఎంపీ డా.కడియం కావ్య డిమాండ్

తెలంగాణలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు.

# వినాయక కాలనీలో తడి- పొడి చెత్త వేర్పుపై అవగాహన కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్**



వరంగల్ ,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): వరంగల్ నగరంలోని 43వ డివిజన్ వినాయక కాలనీ పరిధిలో జీడబ్ల్యూ ఎంసీ మేయర్,కమిషనర్ ఆదేశాల మేరకు తడి చెత్త-పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..తడి చెత్త,పొడి చెత్తను వేరు చేయడం ద్వారా పరిశుభ్రత,ఆరోగ్యం మెరుగుపడుతాయని,పర్యావరణ పరిరక్షణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలకు వివరించారు.ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పౌరుల పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇశ్రమ్ రవి రాజా,జవాన్లు బండి శ్రీధర్,మాదాసి ప్రశాంత్,సిక్క రవి,కాలనీ పెద్దలు,వివిధ ప్రజా సంఘాలు,మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.



# 44వ డివిజన్ అల్లిపురంలో స్వచ్ఛభారత్ డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం



వరంగల్ ,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):44వ డివిజన్ అల్లిపురంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.కమిషనర్ మేడం,ఎంహెచ్ఓ సర్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటి నుంచి తడి చెత్త-పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా 44వ డివిజన్‌లోని ప్రతి కుటుంబానికి పాంప్లెట్ల ద్వారా కూడా వివరాలను తెలియజేస్తున్నారు.ప్రజలందరూ తప్పనిసరిగా చెత్తను వర్గీకరించి అందించాలని అధికారులు సూచిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని సానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.రవీందర్ సర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.జవాన్ మైధం కుమార్‌తో పాటు పారిశుద్ధ్య వర్కర్లు సక్రమంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలంటే ప్రతి ఒక్కరూ చెత్తను వేరు చేసి ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రేగొండలో వజ్ర బిక్షపతి ప్రజా సంగమ యాత్రకు వేగం

**ప్రజలను ప్రత్యక్షంగా పలకరిస్తున్న సర్పంచ్ అభ్యర్థి**



భూపాలపల్లి-రేగొండ,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):వరంగల్ జిల్లా రేగొండ గ్రామ పంచాయతీ 8వ వార్డులో సర్పంచ్ అభ్యర్థి కొలెపాక వజ్ర బిక్షపతి ఇంటింటి ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.ప్రతి ఇంటిని స్వయంగా సందర్శిస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సమస్యలు,అవసరాలు,గ్రామం ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా తెలుసుకుంటున్నారు.ప్రజల మాటలను ఓపికగా వింటూ వారి అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ గట్టి అనుబంధాన్ని ఏర్పరుచుకుంటున్నారు.గ్రామాభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా తీసుకొని రేగొండను అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన



మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని బిక్షపతి స్పష్టం చేశారు.గ్రామంలో రహదారుల అభివృద్ధి,శుద్ధమైన త్రాగునీటి సరఫరా,మెరుగైన పారిశుద్ధ్యం,స్వచ్ఛమైన పాలన,సంక్షేమ పథకాల పారదర్శక అమలు వంటి అంశాలకు పూర్తి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.అదేవిధంగా గ్రామ ప్రజలను ఇబ్బందిపెట్టే కోతులు,కుక్కల బెడదను కూడా నియంత్రిస్తామని హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో గ్రామ అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరమని పేర్కొంటూ,ప్రజలు కత్తెర గుర్తుకు తమ విలువైన ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ ప్రజల ఆదరణతో తమ ప్రజా సంగమ యాత్ర మరింత ఉత్సాహంగా,వేగంగా కొనసాగుతోందని ఆయన అన్నారు.

# బీజేపీ తోనే రాష్ట్ర అభివృద్ధి - మాజీ ఎంపీ సీతారాం నాయక్



మహబూబాబాద్,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):దేశ ప్రధాని నరేంద్ర మోడీ హవా దేశంలో కొనసాగుతుందని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బీచ్ రాజ్ పల్లి గ్రామపంచాయతీ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జరుపుల ఝాన్సీ సురేష్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన తండాలు అభివృద్ధి చెందడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వమే నిధులను విడుదల చేసిందన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ గ్రామాల అభివృద్ధిని కొనసాగిస్తూనే,మరోవైపు దేశ రక్షణ ను కాపాడడంలో ముందుంటున్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందడానికి 60 నుండి 70 శాతం నిధులను నేరుగా కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ అకౌంట్లో జమ చేసిందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో కూడా బిజెపి పార్టీకి ఓట్ల శాతం పెరిగిందని,బిజెపి కోసం పనిచేసే నాయకులు,కార్యకర్తలు ఉన్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాటలు చెప్పి ఈరోజు దానికి 16 శాతానికి చేసిందన్నారు.బీసీలను అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలలో ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు.8 మంది అగ్రవర్ణాల మంత్రులు తమ మంత్రి పదవులను రాజీనామా చేసి బీసీలకు ఇవ్వాలని కోరారు.దేవులపై ఓట్లు పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ నుండి స్థానిక సంస్థలలో చాలా చోట్లలో గెలుపు పొందుతుందని తమ ధీమాను వ్యక్తం చేశారు.రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం హావా నడుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్,బీజేపీ నాయకులు గుగులోత్ శంకర్ నాయక్,మండల అధ్యక్షులు గంగాధర్,బుల్లెట్ కృష్ణ,భాస్కర్,భూక్యా సుధాకర్ నాయక్,బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# కడారి గూడెం గ్రామంలో విస్తృతంగా పంచాయతీ ఎన్నికల ప్రచారం

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు డాక్టర్ పి రాజేశ్వరరావు కొండేటి శ్రీధర్**



వర్ధన్నపేట,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు డాక్టర్ పి రాజేశ్వరరావు కొండేటి శ్రీధర్ బిజెపి సర్పంచ్ అభ్యర్థి కుందూరు లలితా మహేందర్రెడ్డి,ని గెలిపించాలని ఓటర్లను కోరారు.కేంద్ర ప్రభుత్వ నిధులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడతాయని తెలిపారు గ్రామ సమస్యలపై పోరాడుతున్న కుందూరు లలితా మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పర్యటన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



PEDDI SUDARSHAN REDDY
Ex' M.L.A.
Narsampet -103, Warangal Dist.
Mobile.No. 9849210133
Whatsapp No. 94406 10999

RESIDENCE ADDRESS :
# 6-84, Block 7
Nallabelly (V& M) - 506349
Warangal Dist.
TELANGANA STATE - INDIA

Date: 04-12-2025

బహిరంగ లేఖ

శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారికి...

&&&

గత ప్రభుత్వ హయాంలో,శాసనసభ్యుడిగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి విద్య, వైద్యం, సాగు, త్రాగు గ్రామీణ రోడ్లు లాంటి మౌలిక సదుపాయాల కల్పనలో చిత్తశుద్ధితో పనిచేసి అభివృద్ధి చేయడం జరిగింది. మరింత అభివృద్ధి కొనసాగింపులో భాగంగా వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి నిధులను నిల్వ ఉంచాను.గత రెండు సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి నిలిచిపోయింది. ప్రస్తుత ఎమ్మెల్యే నిర్లక్ష్యం,ప్రభుత్వ వైఖరి వలన అభివృద్ధి పనులు ముందుకుసాగడం లేదు. నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి చేయాలని నేను తెచ్చిన నిధులను మీ ప్రభుత్వం రద్దు చేసింది.ఆగిపోయిన అభివృద్ధి పనులను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

రద్దు చేసిన అభివృద్ధి పనుల వివరాలు..

1) నర్సంపేట నియోజకవర్గంలోని 179 గ్రామ పంచాయితీలలో మరియు మున్సిపాలిటీలోని ఆరు వార్డులలో మహిళా సంఘాలకు శాశ్వత భవనాలకు నిధులు మంజూరు చేయడమైనది, ప్రస్తుత ఎమ్మెల్యే గారు వాటిని రద్దు చేశారు..

2) నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సరిపడా నిధులు మంజూరు చేయడమైనది ,నేడు ఆ నిధులను రద్దు చేశారు..

3) నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలను కలుపుతూ గ్రామాలకు తండాలకు అనుసంధానంగా నూతన బీటి రోడ్లను మంజూరు చేయడమైనది కొన్ని రోడ్లు మెటల్ నిర్మాణం కూడా పూర్తి చేసిన తర్వాత పై రోడ్లన్నింటిని రద్దు చేసినారు..

page-1

4) నర్సంపేట నియోజకవర్గం లో వివిధ గ్రామాలలో మండల కేంద్రాలలో గల మసీదులు చర్చిలు దేవాలయాల మరమ్మతులకు మరియు నూతన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసాము.వాటిని కూడా రద్దు చేశారు

5) నియోజకవర్గంలోని అన్ని కులాల ఆత్మగౌరవ భవనాల మరియు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధుల మంజూరు ఇచ్చి, స్థలాలను కూడా గుర్తించడమైనది . 50 శాతం నిర్మాణాలు జరిగిన వాటినీ నిలిపివేశారు..

6) వ్యవసాయ యాంత్రికరణ కోసం పైలెట్ ప్రాజెక్ట్ గా ఆధునిక యంత్రాలను వ్యవసాయ పనిముట్లను రైతులకు 50 శాతం సబ్సిడీ పైన తక్కువ ధరకు అందే విధంగా 75 కోట్ల తో నిధులు మంజూరు చేసాము .ఇందులో 15 కోట్లు ఖర్చు ఇనవి.దీని ద్వారా 25 వేల మంది రైతులు లబ్ధి పొందనున్నారు. ఈ పథకాన్ని కూడా రద్దు చేశారు..

7) హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ మంజూరు చేయడమైనది. దీనికోసం నల్లబెల్లి మండలం కన్నారావుపేట గ్రామపంచాయితీ పరిధిలో సర్వేనెంబర్ 58 లో 54 ఎకరాల భూమి కేటాయిందాము, దీనిలో ఎలాంటి పురోగతి లేదు..

8) మున్సిపాలిటీ లో మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయడం కోసం టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా 44 కోట్ల నిధులను నిలువ ఉంచాము రెండు సంవత్సరాలలో కేవలం 20 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు మిగిలిన నిధులను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు...

9) పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఐదు కోట్లతో ఆడిటోరియం సెంట్రల్ ఏసి నిర్మాణం 90% పనులు పూర్తి అయినవి 10 శాతం పనులను పెండింగ్లో పెట్టి రెండు సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోవడం లేదు..

10) పట్టణ ప్రజల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాము, ఇప్పుడు అది అర్ధాంతరంగా నిలిపివేశారు..

11) మాదన్నపేట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా మార్చాలని ఎనిమిది కోట్ల నిధులు కేటాయిస్తే కేవలం మట్టి పనులను మాత్రమే చేసి బిల్లులను ఎత్తిన ప్రస్తుత ఎమ్మెల్యే గారు మిగతా పనులను అసంపూర్తిగా వదిలేసినాడు...

page-2

12) నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో ఏరియా హాస్పిటల్ నిర్మించాలని గత ప్రభుత్వంలో నిర్ణయం జరిగింది. తక్షణమే నెక్కొండలో ఏరియా హాస్పిటల్ నిర్మించాలి

13) గ్రామాలలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో 59 పల్లె దావకానాలను ఇచినం,అందులో 37 చోట్లా పూర్తికాగా,మరో 22 పల్లె దావకానాలను ఏర్పాటుకు కి అనుమతి ఇచ్చాము రెండు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారు..

14) గత నెలలో వచ్చిన మొంథా తుఫానుతో రైతులు సర్వం కోల్పోయారు అధికారులు చేపట్టిన సర్వేలో నష్టాన్ని తక్కువ చూపించి రైతులకు నష్టం చేశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఎకరాకు 25,000 ఇవ్వాలి.

15) అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ ,రైతు భరోసా పెంపు, రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదు.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీలు 420 హామీలలో భాగంగా మహిళలకు వృద్ధులకు రైతులకు యువకులకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

16) గోదావరి జలాలను పాకాల కి మళ్లించి ప్రాజెక్టు పూర్తి చేసి గత ఐదు సంవత్సరాలుగా రెండో పంటకు నీళ్లు ఇచ్చాము. కాల్వల మరమ్మత్తులకై 160 కోట్లతో అన్ని రకాల అనుమతులతో డిపిఆర్ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉంది వెంటనే మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

పైన తెలిపిన అన్ని రకాల సమస్యలపై ఉమ్మడిగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధిని కొనసాగించాలని నర్సంపేట నియోజకవర్గం ప్రజల తరపున కోరుతున్నాం.

ఇట్లు

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి
(మాజీ శాసనసభ్యులు)
నర్సంపేట.

నర్సంపేట,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు.గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను తీసుకొచ్చిన నిధులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసి అభివృద్ధిని నిలిపివేసిందని ఆయన ఆరోపించారు.గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో విద్య,వైద్యం,సాగునీరు,తాగునీరు,గ్రామీణ రహదారుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు.మరింత అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి నిల్వ ఉంచినప్పటికీ,గత రెండు సంవత్సరాలుగా ప్రస్తుత ఎమ్మెల్యే నిర్లక్ష్యం,ప్రభుత్వ వైఖరి వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.రద్దు చేసిన పనులను వెంటనే పునఃప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారన్నారు.



### రద్దు చేసిన అభివృద్ధి పనుల వివరాలు

1.179 గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీ ఆరు వార్డుల్లో మహిళా సంఘాలకు శాశ్వత భవనాల నిర్మాణ నిధుల రద్దు. 2.అన్ని మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ కోసం మంజూరు చేసిన నిధుల రద్దు. 3.గ్రామాలు,తండాలకు అనుసంధానంగా మంజూరు చేసిన బీటీ రోడ్ల రద్దు. 4.మసీదులు,చర్చిలు,దేవాలయాల మరమ్మతులు,నిర్మాణాలకు కేటాయించిన నిధుల రద్దు. 5. 5.కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలు,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాల నిలిపివేత. 6. 75 కోట్లతో చేపట్టిన వ్యవసాయ యాంత్రికరణ పైలట్ ప్రాజెక్ట్ రద్దు. 7.హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ నిర్మాణంలో ఎలాంటి పురోగతి లేకపోవడం. 8.టీయూఎఫ్ఐడీసీ ద్వారా మున్సిపాలిటీ మౌలిక వసతుల అభివృద్ధికి మిగిలిన నిధుల వినియోగం లేకపోవడం. 9. 90 శాతం పూర్తి అయిన సెంట్రల్ ఏసీ ఆడిటోరియం ప్రారంభం కాకపోవడం. 10.ఇంటిగ్రేటెడ్ వెజ్ & నాన్ వెజ్ మార్కెట్ అర్ధాంతరంగా నిలిచిపోవడం. 11.మాదన్నపేట చెరువు మినీ ట్యాంక్‌బాండ్ పనులు అసంపూర్తిగా వదిలేయడం. 12.నెక్కొండలో ఏరియా హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్న డిమాండ్. 13.మిగిలిన 22 పల్లె దావాఖానాల ఏర్పాటు పెండింగ్. 14.ముంతా తుఫాను నష్టపరిహారంగా ఎకరాకు రూ. 25,000 చెల్లించాలని డిమాండ్. 15.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు రుణమాఫీ,రైతు భరోసా,పంటల బోనస్ హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి. 16.పాకాల ప్రాజెక్టుకు సంబంధించిన కాల్వల మరమ్మతులకు 160 కోట్ల డీపీఆర్‌కు వెంటనే అనుమతి ఇవ్వాలని డిమాండ్.ఈ అన్ని అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధిని కొనసాగించాలని నర్సంపేట ప్రజల తరపున ముఖ్యమంత్రిని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్,మాజీ ఎంపీపీ నల్ల మనోహర్‌రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్,క్లస్టర్ బాధ్యులు కడారి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలులో అధికారుల నిర్లక్ష్యం -జఫర్గడ్ మండలంలో ప్రజల ఆగ్రహం




జఫర్గఢ్ ,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అమలులో ఉండాల్సిన ఎన్నికల కోడ్‌ను అధికారులు సరిగా అమలు చేయడంలేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సంఘం కోడ్ విధించినప్పటికీ,అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.




మండలంలోని తమ్మడపల్లి జి,ఓబులాపూర్,జఫర్గడ్ మండల కేంద్రంతో పాటు తిడుగు తదితర గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన జెండాలు, ఫ్లెక్సీలు,గోడలపై వ్రాతలు ఇప్పటికీ అలాగే కనిపిస్తున్నాయి.ఇది స్పష్టంగా ఎన్నికల నియమావళికి విరుద్ధమని ప్రజలు అంటున్నారు.ఈ విషయమై సంబంధిత అధికారి అయిన మండల ఎంపీడీఓను వివరణ కోరగా,స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు పార్టీ గుర్తులు ఉండవు కాబట్టి,




జెండాలు, ఫ్లెక్సీలు ఉండడంలో అభ్యంతరం లేదని సమర్థించుకోవడం గమనార్హం.అయితే,ఈ వివరణపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలు పూర్తిస్థాయిలో జరగకపోవడం వల్ల ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయా అనే సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ పరిస్థితిపై ఎన్నికల కమిషనర్ తక్షణమే స్పందించి,సదరు గ్రామాల్లో పర్యవేక్షణ చేసి,కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నిరుద్యోగ యువతను,విద్యార్థులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటాం-నర్సంపేట బిఆర్ఎస్వీ నేతలు



నర్సంపేట,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):నిరుద్యోగ యువతను,విద్యార్థులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు నర్సంపేటకు రానున్న పర్యటనను అడ్డుకుంటామని బిఆర్ఎస్వీ నాయకులు హెచ్చరించారు.నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్వీ కన్వీనర్ సదిరం వినయ్,నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వీ అధ్యక్షుడు దేవోజు హేమంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీసుకొచ్చిన నిధులతోనే ప్రస్తుతం శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారని,కానీ కొత్త ప్రభుత్వంగా నర్సంపేట నియోజకవర్గానికి ఇప్పటివరకు ఒక్క రూపాయి నిధి కూడా కేటాయించలేదని ఆరోపించారు.పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలో పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలనే ఉద్దేశంతో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ,సైనిక్ స్కూల్‌తో పాటు అన్ని మండల కేంద్రాల్లో బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాలలు,కళాశాలలు మరియు నర్సంపేట పట్టణంలో అన్ని వర్గాల విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు తీసుకువచ్చి నర్సంపేటను ఒక విద్యా హబ్‌గా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి,మహిళా విద్యార్థులకు స్కూటీలు,5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తామని హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం యువతను మోసం చేసిందని ఆరోపించారు.అందుకే రేపటి ముఖ్యమంత్రి పర్యటనను బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని స్పష్టం చేశారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో అనేక సమస్యలు తలెత్తాయని,ఫీజు రీయింబర్స్మెంట్ అందక విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.పెండింగ్ ఫీజు బకాయిలు పూర్తిగా విడుదల చేసే వరకూ తమ పోరాటం ఆగదని బిఆర్ఎస్వీ నేతలు హెచ్చరించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరుద్యోగులు,విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోతు ప్రవీణ్,బానోతు జీవన్,భూక్య ప్రశాంత్,మంకిడి సూర్యప్రకాష్,మంకిడి వికాస్,మంకిడి వెంకటేష్,హరీష్,సోలం శ్రీకాంత్,శివశంకర,మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లను అభినందించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యన్న

### ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనకు కట్టుబడి పనిచేయాలని సూచనలు



భూపాలపల్లి,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):గ్రామాభివృద్ధి కోసం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొని పారదర్శక పరిపాలనతో ముందుకు సాగాలని ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.గురువారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణపురం మండలం బుద్దారం గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ విడిదినేని శ్రీలత%-%అశోక్, వారితో పాటు 12



మంది వార్డు సభ్యులు, అలాగే రేగొండ మండలం కొత్తపల్లి(బీ) గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ బూతం రజిత%-%రమేష్ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిశారు.అదేవిధంగా రేగొండ మండలం రేపాక గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ గుళ్ల స్వప్న%-%తిరుపతి ఎమ్మెల్యే ను మంజూరునగర్ క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.వారికి కూడా ఎమ్మెల్యే శాలువా కప్పి, స్వీట్లు తినిపించి అభినందనలు



తెలిపారు.రేపాక గ్రామంలో ప్రజల ఐక్యతతో ఏకగ్రీవ ఎన్నిక జరగడం సంతోషకరమని చెప్పారు.

సర్పంచ్‌లకు శాలువాలతో సత్కారం – అభినందనలు వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

సర్పంచ్‌లు మరియు వారి బృందం అందించిన పూల బొకేలను స్వీకరించిన ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ ప్రజల ఐక్యతతో ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎన్నుకోవడం అభినందనీయం అని చెప్పారు. గ్రామాభివృద్ధికి ఇది బలమైన సంకేతమని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్‌ల కీలక బాధ్యతపై సూచనలు

ఎమ్మెల్యే మాట్లాడుతూ

గ్రామాల్లో మౌలిక వసతులు,
రహదారుల అభివృద్ధి,
శుద్ధమైన తాగునీరు,
విద్య–ఆరోగ్య సదుపాయాల బలోపేతం,
సంక్షేమ పథకాల పారదర్శక అమలు

వంటి అంశాలు అత్యంత ముఖ్యం అని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను అందరికీ చేరేలా చేయడం సర్పంచ్‌ల బాధ్యతగా పేర్కొన్నారు.

“మీరు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి.. గ్రామాభివృద్ధే మీ ధ్యేయం కావాలి.అవసరం ఉన్న ప్రతి సందర్భంలో నా పూర్తి సహకారం మీతో ఉంటుంది” అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి భద్రయ్య కాంగ్రెస్‌లో చేరిక

గణపురం మండలం బుద్దారం గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొమురాజు భద్రయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి అతడిని ఆహ్వానించారు.

# ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించిన రేగొండ ఎస్సై రాజేష్





జయశంకర్ భూపాలపల్లి రేగొండ,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంగా రేగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై రాజేష్ తిరుమలగిరి గ్రామంలో గ్రామస్తులతో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్టవ్యవస్థ కాపాడడం, మరియు ఎన్నికలను స్వేచ్ఛా%-%నిష్పక్షపాత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన జాగ్రత్తలపై ఎస్సై గ్రామ ప్రజలకు వివరించారు.

సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ప్రతి గ్రామస్థుడు చట్టాలు, నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకునే వారు గానీ, గ్రామ ప్రజలు గానీ నియమాలను ఉల్లంఘించే చర్యలు ఏవైనా జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో మద్యం సరఫరా, పంపిణీ, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ తరహా నేరాలు గ్రామాల్లో గొడవలకు, శాంతిభద్రతా సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, ఇటువంటి చర్యల్లో పాల్గొనేవారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు,సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక హెచ్చరికలు జారీ చేసిన ఎస్సై రాజేష్ , అపవాదాలు, ఉద్రేకపరిచే పోస్టులు, వదంతులు, ఇతరులను దారితప్పించే సందేశాలు పెట్టడం చట్టపరమైన నేరమని తెలిపారు. గ్రామంలో సామాజిక సౌహార్ద్రాన్ని దెబ్బతీసే పోస్టులు పెట్టకుండా జాగ్రత్తగా ఉండాలని గ్రామస్తులను హెచ్చరించారు.

### ప్రచార వాహనాలపై సూచనలు

ఎన్నికల ప్రచారంలో ఉపయోగించే వాహనాలన్నీ చట్టబద్ధ పత్రాలు కలిగి ఉండాలని, వాహనాల అనుమతులు, ఇంధనం, సౌండ్ సిస్టమ్ వినియోగం వంటి అంశాలు ఎన్నికల నియమావళికి అనుగుణంగా ఉండాలన్నది ఎస్సై సూచన. అలాగే,ఒకరిపై మరొకరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని,అనుమతించిన సమయాల్లోనే ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని,అల్లర్లు, వివాదాలకు దారితీసే చర్యలను పూర్తిగా నివారించాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.గ్రామంలో శాంతి భద్రతలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్సై రాజేష్ స్పష్టంగా అన్నారు. ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించడానికి గ్రామస్థులు వెనుకాడకూడదని సూచించారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు అందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.తిరుమలగిరి గ్రామ పౌరులతో జరిగిన ఈ సమావేశం గ్రామ ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడమే కాకుండా, రాబోయే ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# దంట్లకుంట తండ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బానోతు విజయ



మహబూబాబాద్,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం దంట్ల కుంట తండా గ్రామపంచాయతీ శివారు దుబ్బ తండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భానోత్ విజయ నామినేషన్ దాఖల్ చేశారు.దంట్లకుంట తండా,దుబ్బ తండా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తానన్నారు.గ్రామ ఓటర్ల నిర్ణయం మేరకు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానని ఓటర్లకు ఇచ్చిన హామీ నెరవేరుస్తానని చెప్పారు.వారి వెంట భానోత్ ప్రసాదు దుబ్బ తండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్,నవీన్ రావు ఆశీస్సులతో బిఆర్ఎస్ అభ్యర్థి గా కౌలురీ శిరీష హరీష్ నామినేషన్ దాఖలు



మహబూబాబాద్,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):మరిపెడ మండలం అనేపురం గ్రామంలో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా కౌలురీ శిరీష హరీష్ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ ప్రక్రియ భాగంగా గురువారం అనేపురం సర్పంచ్ పదవికి బరిలో నిలిచేందుకు తన పత్రాలు దాకాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాన్ని పలు కార్యక్రమాలు అభివృద్ధి చేసేందుకు ఎలాంటి సమస్య అయిన నా సమస్యగా ముందుకు వెళ్లి నెరవేరుస్తానని నేను హామీ ఇస్తున్నాను రాబోయే రోజుల్లో అభివృద్ధికి అంకితమవుతాయని తెలిపారు.గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోవడమే తన ముఖ్య ద్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గందసిరి వీరన్న,మాజీ ఉప సర్పంచ్ వేప చేతుల శ్రీనివాస్,మంద వెంకన్న,కొండ ఎల్లెష్,తండ వీరన్న,నరేష్,సతీష్,శిరీష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కూనూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పల్లెపాటి రజిత జయపాల్ రెడ్డికి అవకాశం

## - ప్రజల మద్దతుతో గెలుపు కోసం విజ్ఞప్తి



జఫర్ఘడ్ ,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):జనగామ జిల్లా జఫర్ఘడ్ మండలం కూనూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పల్లెపాటి అవకాశం లభించిన సందర్భంగా తమకు అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు.గత ఎన్నో సంవత్సరాలుగా రాని అవకాశం ఈసారి జనరల్ మహిళ కోటాలో రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచిగా గెలిచిన అభ్యర్థి వెనుక నిలిచి,తమ వంతు సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేసినట్లు గుర్తు చేశారు.ఇప్పుడు మరోసారి ప్రజలు తనకు అవకాశం ఇస్తే గ్రామంలో మిగిలి ఉన్న సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి అంకితభావంతో పని చేస్తానని హామీ ఇచ్చారు.కావున గ్రామ ప్రజలందరూ తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అఖండ 2 - తాండవం పోస్టర్ ఆవిష్కరణ





నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన 'అఖండ 2 - తాండవం' చిత్రం నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది. దివ్యతాండవం తాలూకు ప్రమోషన్లతో ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా హీరో బాలకృష్ణకు, దర్శకుడు బోయపాటి శ్రీనుకు, చిత్రబృందానికి సినీ వర్గాలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద గల సుదర్శన్ థియేటర్ వద్ద ఆయన వీరాభిమాని అలీ భాయ్ ఆధ్వర్యంలో అఖండ 2 పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి బాలయ్య అభిమానులు తప్పకుండా సినిమాను తిలకించాలని ఆయన అభిమానులకు పిలిపించారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ శ్రీను, షాబాద్,అనిల్ , శ్రీరాములు శ్రీనివాస్ , శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం గ్రామంలో టిఆర్పి సర్పంచ్ అభ్యర్థిగా రోడ్డ వంశీ ప్రకటన



జయశంకర్ భూపాలపల్లి/ మల్హర్‌రావు,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):రుద్రారం గ్రామంలో జరిపిన సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) సర్పంచ్ అభ్యర్థిగా రోడ్డ వంశీని పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అధికారికంగా ప్రకటించారు.అనంతరం నాయకులు సాగర్ సమక్షంలో నామినేషన్ పత్రాలు అభ్యర్థికి అందజేశారు.ఈ సందర్భంగా టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ..బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల అభివృద్ధి కోసం టిఆర్పి పార్టీ కట్టుబడి పనిచేస్తుందని,యువతకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీగా టిఆర్పి గుర్తింపు తెచ్చుకుందని తెలిపారు.బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి పార్టీల్లో ధన బలం కలిగిన వ్యక్తులకు టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు.రోడ్డ వంశీ నిజాయితీగల,చదువుకున్న యువ నాయకుడు అని పేర్కొన్న రవి పటేల్,గ్రామ సమస్యలపై పూర్తి అవగాహనతో పనిచేస్తున్న వంశీ విజయం రుద్రారం గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.ప్రజలు ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పార్టీ ముఖ్య ఎజెండా గురించి మాట్లాడుతూ..పేద,బడుగు,బలహీన వర్గాల విద్య%-%వైద్యం,మంచి పాలన,భూమిలేని నిరుపేదలకు ఎకరా ఎకరాల భూముల కేటాయింపు తన పార్టీ ప్రధాన లక్ష్యాలు అని తెలిపారు.ఈ సంకల్పం కార్యరూపం దాల్చడానికి టిఆర్పి అభ్యర్థులను ప్రజలు విజయం దిశగా నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమల చంద్రశేఖర్,గట్టు శ్రీకాంత్,ఓ.కోపేల శ్రీధర్,పసుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు-వాట్సాప్ గ్రూప్‌ల అడ్మిన్‌లకు ఎస్సై దివ్య కీలక సూచనలు



భూపాలపల్లి కొత్తపల్లిగోరి,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అమల్లో ఉన్న ఎన్నికల నియమావళిని కట్టుబడి పాటించాలని, ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్ గ్రూప్‌లలో రాజకీయ ప్రచారం,తప్పుదారి పట్టించే పోస్టులు,ప్రేరేపించే వ్యాఖ్యలు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపల్లిగోరి ఎస్సై ఎస్.దివ్య గ్రామ ప్రజలకు సూచించారు.ఈ మేరకు ఆమె ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.ఎస్సై దివ్య మాట్లాడుతూ..వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌ల బాధ్యత చాలా ముఖ్యమని,వారి గ్రూప్‌లలో ఎవరు ఎన్నికల నియమావళి ఉల్లంఘించే విధంగా పోస్టులు పెట్టినా,ఆ పోస్టులు పెట్టిన వ్యక్తితో పాటు గ్రూప్ అడ్మిన్‌పై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో సోషల్ మీడియా పర్యవేక్షణ గట్టి స్థాయిలో జరుగుతోందని,తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడం చట్టపరంగా శిక్షార్హమని గుర్తుచేశారు.గ్రామాల్లో మైకులు,డీజేలు,లౌడ్‌స్పీకర్ల వినియోగం కచ్చితంగా నియంత్రణలో ఉండాలని,ఎవరు ఇటువంటి పరికరాలను ఉపయోగించాలనుకున్నా ముందుగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని ఎస్సై దివ్య తెలిపారు.అనుమతి లేకుండా శబ్ద పరికరాలు వినియోగిస్తే శిక్షార్హ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగాలంటే గ్రామ ప్రజలు,యువత,ఓటర్లు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు.ఎన్నికల కాలంలో ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసులు పర్యవేక్షణను మరింత బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల నిబంధనలు పాటించడంలో అందరూ సహకరిస్తే,గ్రామలలో శాంతి భద్రతలు చెదరకుండా ఎన్నికలు ప్రశాంతంగా సాగుతాయని ఎస్సై దివ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికల నామినేషన్ వేస్తున్న తల్లి..

## ఏడుస్తున్న చిన్నారికి తల్లి అయిన ఎస్సై గడ్డం ఉమా.



మహబూబాబాద్,04 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్):మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచెర్ల గ్రామ నామినేషన్ కేంద్రంకు హాజరయ్యేందుకు హూన్యతండా గ్రామానికి చెందిన భూక్యా మంజులరాంబాబు నాయక్ 4వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు వేయడానికి మహిళ తన 6 నెలల బాబుతో వచ్చింది. మూడో విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలో భాగంగా నామినేషన్ కేంద్రం వద్ద గురువారం వివిధ పార్టీల నుండి సర్పంచ్, వార్డులుగా పోటీ చేసే అభ్యర్థులు మధ్యాహ్నం తర్వాత ఎక్కువగా రావడంతో సమయం ఎక్కువ అయ్యే అవకాశం ఉండడంతో అయినప్పటికీ ఆ తల్లికి తన చిన్నారిని ఎన్నికల నామినేషన్ కేంద్రంకి తీసుకురావాల్సి వచ్చింది. అయితే నామినేషన్ కేంద్రం వద్ద ఉన్న డ్యూటీ నిర్వహిస్తున్న ఎస్సై గడ్డం ఉమా ఆమెకు మద్దతుగా నిలిచారు. డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో నామినేషన్ దాఖలు చేస్తున్న మహిళ బిడ్డను చూసుకుంటున్న మహిళా ఎస్సై పై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రోటీన్ల లోపం ఉంటే మన శరీరంలో కనిపించే లక్షణాలు, సంకేతాలు ఇవే.. ఏయే ఆహారాలను తినాలంటే..?

హెల్త్ న్యూస్, 04 డిసెంబర్ (తెలుగు గళం): మన శరీరానికి రోజూ అవసరం అయ్యే పోషకాల్లో ప్రోటీన్లు కూడా ఒకటి. ప్రోటీన్లు మనకు పెద్ద ఎత్తున అవసరం అవుతాయి. ప్రతి ఒక్కరు రోజూ కచ్చితంగా తమ శరీర బరువుకు అనుగుణంగా ప్రోటీన్లను తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి ఒక కిలో శరీర బరువుకు గాను 0.75 గ్రాముల ప్రోటీన్లను మనం తీసుకోవాలి. అప్పుడే శరీరానికి శక్తి లభిస్తుంది. కండరాలు మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటాము. దేహం దృఢంగా మారుతుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న గణాంకాల ప్రకారం ప్రస్తుతం చాలా మంది ప్రోటీన్లు ఉండే ఆహారాలను సరిగ్గా తీసుకోవడం లేదని తేలింది. అందరూ జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. దీని కారణంగా చాలా మందికి ప్రోటీన్ల లోపం కూడా వస్తుందని హెచ్చరిస్తున్నారు.




విపరీతమైన అలసట, నీరసం..

ప్రోటీన్ల లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. ప్రోటీన్ల లోపం ఉన్నవారు ఎల్లప్పుడూ నీరసంగా ఉంటారు. బలహీనంగా అనిపిస్తారు. అలసట ఎక్కువగా ఉంటుంది. చిన్న పనిచేసినా విపరీతమైన అలసట వస్తుంది. అలాగే కండరాల నొప్పులు కూడా ఉంటాయి. బద్దకంగా ఉంటారు. ఏ పని చేయాలనిపించదు. ఇక బరువు తగ్గడం కోసం ఎన్ని వ్యాయామాలు చేసినా డైట్‌ను పాటించినా బరువు తగ్గలేకపోతుంటారు. ప్రోటీన్ల లోపం వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ లోపం ఉంటే మెదడుపై కూడా ప్రభావం పడుతుంది. దీని వల్ల మూడ్ మారుతుంది. ఎల్లప్పుడూ ఏదో కోల్పోయినట్లు ఉంటారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి.

ఎముకలు, చర్మం, జుట్టు సమస్యలు..

ప్రోటీన్ల లోపం ఉన్నవారికి లో షుగర్ సమస్య ఏర్పడుతుంది. శరీరంలో షుగర్ లెవల్స్ ఎల్లప్పుడూ పడిపోతుంటాయి. దీంతో నీరసం వచ్చి స్పృహ తప్పినట్లు అనిపిస్తుంది. ప్రోటీన్ల లోపం ఉంటే ఎముకలకు క్యాల్షియం, విటమిన్ డి సైతం సరిగ్గా లభించవు. దీంతో అవి నొప్పులుగా ఉంటాయి. ఎల్లప్పుడూ ఎముకల నొప్పి ఉంటుంది. ఎముకలు బలహీనంగా కూడా మారుతాయి. చిన్న దెబ్బ తగిలినా ఎముకలు విరిగిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రోటీన్ల లోపం ఉంటే చర్మం ఎల్లప్పుడూ కందిపోయి ఎర్రగా కనిపిస్తుంది. కొందరికి చర్మంపై పొట్టు రాలుతుంది. పొలుసులుగా ఏర్పడి చర్మం ఊడిపోతుంది. అలాగే జుట్టు బాగా రాలిపోతుంది. వెంట్రుకలు పలుచబడతాయి. అలాగే గోర్లు బలహీనంగా మారుతాయి. అందవిహీనంగా కనిపిస్తాయి. గోర్లు చిట్లిపోతాయి. ఇలా ప్రోటీన్ల లోపాన్ని మనం సులభంగా గుర్తించవచ్చు.

ఈ ఆహారాలను తినాలి..

ఇక ఈ లక్షణాలు ఉన్నవారు రోజూ ప్రోటీన్లు ఉండే ఆహారాలను తింటుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. దీంతో ఆయా అనారోగ్య సమస్యలు కూడా తగ్గిపోతాయి. ఆరోగ్యంగా ఉంటారు. ఇక ప్రోటీన్లు మనకు ఎక్కువగా పప్పు దినుసులు, బీన్స్, శనగలు, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు, పచ్చి బఠానీలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు, పాల వంటి ఆహారాల్లో లభిస్తాయి. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే కావల్సినన్ని ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి.

# పీకన్ నట్స్ గురించి మీరు ఎప్పుడైనా విన్నారా..? వీటిని రోజూ తింటే ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..!

హెల్త్ న్యూస్, 04 డిసెంబర్ (తెలుగు గళం): బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్ వంటి అనేక రకాల నట్స్ గురించి చాలా మందికి తెలుసు. కానీ మనకు తెలియని ఇంకా ఎన్నో రకాల నట్స్ మనకు అందుబాటులో ఉన్నాయి. అవన్నీ మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఇక అలాంటి నట్స్‌లో పీకన్ నట్స్ కూడా ఒకటి. అయితే వీటి గురించి చాలా మందికి తెలియదు. వీటి గురించి చాలా మంది ఎప్పుడూ విని కూడా ఉండరు. కానీ ఇవి కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పీకన్ నట్స్ ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను సైతం కలిగి ఉంటాయి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసుకునేందుకు, పోషకాహార లోపాన్ని తగ్గించుకునేందుకు ఈ నట్స్ ఎంతగానో దోహదం చేస్తాయి. కనుక వీటిని రోజూ తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు.

గుండె జబ్బులు రాకుండా..

పీకన్ నట్స్‌లో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక ఈ నట్స్‌ను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి. ఈ నట్స్‌లో మెగ్నిషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండడం వల్ల వీటిని తింటుంటే శరీరంలోని వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా రక్త నాళాల వాపులను



తగ్గించుకోవచ్చు. దీని వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నట్స్ ఎంతో దోహదం చేస్తాయి. ఈ నట్స్‌ను రోజూ తింటుంటే బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

బరువు తగ్గేందుకు..

పీకన్ నట్స్‌లో విటమిన్ ఇ తోపాటు పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక వీటిని తింటే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఈ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. అలాగే ఈ నట్స్‌లో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వుల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. కనుక అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల మాంగనీస్ అధికంగా లభిస్తుంది. ఇది శరీర మెటబాలిజం పెరిగేలా చేస్తుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

రక్తహీనతకు..

పీకన్ నట్స్‌లో కాపర్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణానికి సహాయం చేస్తుంది. ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్త హీనత తగ్గుతుంది. అలాగే నాడీ మండల వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. పీకన్ నట్స్‌లో విటమిన్ బి1 అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. శరీర మెటబాలిజం పెరిగేలా చేస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేస్తున్నవారు, జ్వరం వచ్చిన వారు ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల షుగర్ ఉన్నవారికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఎంతో సహాయం చేస్తాయి. ఇలా పీకన్ నట్స్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే వీటిని రోజూ ఒక గుప్పెడు మోతాదులో తింటుంటే సరిపోతుంది.

# చరిత్ర సృష్టించిన 'మిస్సైల్ స్టార్క్'.. టెస్టుల్లో తోపు బౌలర్‌గా రికార్డు..!




స్పోర్ట్స్ న్యూస్, 04 డిసెంబర్ (తెలుగు గళం): యాషెస్ సిరీస్‌లో వికెట్ల వేట కొనసాగిస్తున్న మిచెల్ స్టార్క్ మరో రికార్డు సృష్టించాడు. గబ్బాలో జరుగుతున్న పింక్‌బాల్ టెస్టు లో ఇంగ్లండ్ మిడిలార్డర్‌ను కూల్చిన స్టార్క్.. సుదీర్ఘ ఫార్మాట్‌లో తోపు బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఐదో వికెట్ తీశాక పాకిస్థాన్ లెజెండ్ వసీం అక్రమ్ ను దాటేసిన స్టార్క్.. టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన ఎడమ చేతివాటం పేసర్‌గా అవతరించాడు. ప్రస్తుతం స్టార్క్ ఖాతాలో 415 వికెట్లు ఉన్నాయి.

ప్రపంచంలోని అత్యుత్తమ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా ఎదిగిన మిచెల్ స్టార్క్ రికార్డులను తిరగరాస్తున్నాడు. స్వదేశంలో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లను వణికిస్తున్న ఈ పేస్ గన్... గబ్బా టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లతో ఆల్‌టైమ్ రికార్డు పట్టేశాడు. హ్యారీ బ్రూక్‌ను ఔట్ చేసిన స్టార్క్.. పాక్ దిగ్గజం వసీం అక్రమ్‌ను వెనక్కి నెట్టేశాడు. అక్రం 104 టెస్టుల్లో వికెట్లు తీయగా.. ఆసీస్ స్పీడ్‌స్టర్ 102 మ్యాచ్ పూర్తికాక ముందే ఈ ఫీట్ సాధించాడు. 2011లో తన టెస్టు కెరీర్ మొదలైన గబ్బా మైదానంలోనే ఈ కంగారూ పేసర్ వికెట్ల వీరుడిగా చరిత్ర లిఖించడం విశేషం.

టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్‌ఆర్మ్ పేసర్ల జాబితాలో శ్రీలంక వెటరన్ చమిండ వాస్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. 317 వికెట్లతో న్యూజిలాండ్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ నాలుగో స్థానంలో ఉండగా.. భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ 311 వికెట్లతో ఐదో ప్లేస్‌లో నిలిచాడు. ఒకప్పుడు లంక ప్రధాన పేసరైన వాస్ 111 మ్యాచుల్లో 29.598 సగటుతో 355 వికెట్లు పడగొట్టాడు.

**వన్డేల్లో వంద వికెట్ల క్లబ్‌లో**

నిరుడు నవంబర్‌లో స్టార్క్ వన్డేల్లో వంద వికెట్ల క్లబ్‌లో చేరాడు. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో నిప్పులు చెరిగిన ఈ పొడగరి పేసర్ సొంతగడ్డపై అత్యంత వేగంగా వికెట్ల సెంచరీ కొట్టేశాడు. తద్వారా మాజీ పేసర్ బ్రెట్ లీ పేరిట ఉన్న రికార్డు బ్రేక్ చేశాడు. పాక్ ఆటగాడు సయీం అయూబ్ వికెట్ తీసిన స్టార్క్ 54 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయికి చేరుకున్నాడు. దాంతో, 55 ఇన్నింగ్స్‌ల్లో 100 వికెట్లు పడగొట్టిన బ్రెట్ లీ రెండో ర్యాంకుకు పడిపోయాడు.

# నిప్పులు చెరిగిన స్టార్క్.. రికార్డు శతకం బాదేసిన రూట్..!



స్పోర్ట్స్ న్యూస్, 04 డిసెంబర్ (తెలుగు గళం): యాషెస్ సిరీస్ తొలి మ్యాచ్‌లో చిత్తుగా ఓడిన ఇంగ్లండ్ గబ్బా టెస్టు లో తడబడి నిలబడింది. జో రూట్ (135 నాటౌట్) సూపర్ సెంచరీతో జట్టును ఆదుకోగా ఆలౌట్ ప్రమాదం తప్పించుకుంది. ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్(6-71) నిప్పులు చెరిగినా.. క్రీజులో పాతుకుపోయిన రూట్ టెయిలెండర్లతో పోరాడి జట్టు స్కోర్ మూడొందలు దాటించాడు. జోఫ్రా ఆర్చర్(32 నాటౌట్)తో కలిసి పదో వికెట్‌కు రూట్ 61 రన్స్ జోడించాడు. ఫలితంగా మొదటి రోజు ఆట ముగిసే సరికి ఇంగ్లండ్ 325 పరుగులు చేసి పరువు కాపాడుకుంది.

బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరుగుతున్న పింక్‌బాల్ టెస్టులోనూ ఇంగ్లండ్ తొలి రోజే షాక్ తగిలింది. పెర్త్‌లో పది వికెట్లు తీసి.. బెన్ స్టోక్స్ బృందాన్ని కుప్పకూల్చిన మిచెల్ స్టార్క్(6-761) మరోసారి పర్యాటక జట్టును దెబ్బకొట్టాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే పెద్ద షాకిస్తూ ఓపెనర్ బెన్ డకెట్(0), ఓలీ పోప్(0)లను ఔట్ చేశాడు స్టార్క్. స్టార్క్ విజృంభణతో 5 పరుగులకే 2 వికెట్లు పడిన అనంతరం క్రీజులోకి వచ్చిన జో రూట్(135 నాటౌట్ 202 బంతుల్లో 15 ఫోర్లు, ఒక సిక్సర్‌తో)తో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఓపెనర్ జాక్ క్రాలే(76)తో కలిసి స్కోర్‌బోర్డును నడిపించిన రూట్.. 181 బంతుల్లో కంగారూ గడ్డపై మొదటి శతకం సాధించాడు. ఈ ఫార్మాట్‌లో రూట్‌కిది 40వ సెంచరీ కావడం విశేషం.

**264 పరుగులకే 9 వికెట్లు**

క్రాలే, రూట్ ద్వయాన్ని నెసర్ విడదీసి ఇంగ్లండ్‌ను కష్టాల్లో పడేశాడు. ఆ తర్వాత వచ్చిన హ్యారీ బ్రూక్(31)ను పెవిలియన్ పంపిన స్టార్క్.. డేంజరస్ జేమీ స్మిత్(0), విల్ జాక్స్(19), గస్ అట్కిన్సన్(4), బ్రైడన్ కార్సే(0)లను ఔట్ చేసి ఇంగ్లండ్‌ను ఆలౌట్ అంచున నిలిపాడు. 264 పరుగులకే 9 వికెట్లు పడినా రూట్ మాత్రం పట్టువదల్లేదు. చివరి బ్యాటరైన జోఫ్రా ఆర్చర్(32 నాటౌట్) సహకారంతో జట్టు స్కోర్ 300 దాటించాడు. వికెట్ కాపాడుకుంటూ చక్కని షాట్లు ఆడిన ఆర్చర్, రూట్ హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. దాంతో.. తొలిరోజు ఆట ముగిసే సరికి ఇంగ్లండ్ 9 వికెట్ల నష్టానికి 325 రన్స్ చేసింది. గబ్బాలో ఐదో వికెట్ తీశాక పాక్ దిగ్గజం వసీం అక్రమ్ రికార్డు బ్రేక్ చేశాడు స్టార్క్. టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా చరిత్రకెక్కాడు ఆసీస్ స్పీడ్‌స్టర్.

# తెలంగాణ పతక జోరు.. ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్విమ్మింగ్ టోర్నీ

స్పోర్ట్స్ న్యూస్, 04 డిసెంబర్ (తెలుగు గళం): ఢిల్లీ వేదికగా జరుగుతున్న 69వ ఎస్‌జీఎఫ్ఐ జాతీయ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్విమ్మర్లు పతక జోరు కనబరిచారు. బుధవారం జరిగిన వేర్వేరు ఈవెంట్లలో స్వర్ణం సహా రెండు రజతాలు, కాంస్యం దక్కించుకున్నారు. బాలుర అండర్-19 బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో తెలంగాణ స్విమ్మర్ మైలారి సుహాస్ ప్రీతమ్ 2:06: 28 సెకన్ల టైమింగ్‌తో పసిడి పతకంతో మెరిశాడు.

ఇదే విభాగంలో అమన్(కర్ణాటక), తీర్థ సామా(కేరళ) వరుసగా రజత, కాంస్యాలు కైవసం చేసుకున్నారు. బాలుర అండర్-19 400మీటర్ల వ్యక్తిగత మెడ్లే లో దూలిపూడి వర్షిత్ 4:40: 41సెకన్లతో రజతం ఖాతాలో వేసుకున్నాడు. బాలుర అండర్-17 50మీటర్ల బటర్‌ఫ్లై క్యాటగిరీలో ఇషాన్‌దాస్ (25.93సె) రజతంతో మెరువగా, గౌతమ్‌శశి వర్ధన్ (26.25సె) కాంస్యం సొంతం చేసుకున్నాడు.



# ఆశిష్ నయా చరిత్ర... ఆసియా ఈక్వెస్ట్రియన్ చాంపియన్‌షిప్స్‌లో స్వర్ణం




స్పోర్ట్స్ న్యూస్, 04 డిసెంబర్ (తెలుగు గళం): భారత ఈక్వెస్ట్రియన్ ఆశిష్ లిమాయె సరికొత్త చరిత్ర సృష్టించాడు. పట్టాయ (థాయ్‌లాండ్)లో జరిగిన ఏషియన్ ఈక్వెస్ట్రియన్ చాంపియన్‌షిప్స్‌లో అతడు స్వర్ణం సాధించి ఈ టోర్నీ చరిత్రలో భారత్‌కు తొలి వ్యక్తిగత స్వర్ణం అందించిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు.

విల్లీ బీ డన్ (గుర్రం పేరు)తో కలిసి సత్తాచాటిన అతడు.. డ్రెస్సేజ్ రౌండ్‌లో మూడో స్థానంలో నిలిచినా క్రాస్ కంట్రీ, జంపింగ్ ఫేస్‌లో మాత్రం అదరగొట్టాడు. మూడు విభాగాల్లో కలిసి 29.4 పాయింట్లతో పసిడి నెగ్గాడు. ఈ ఈవెంట్‌లో భారత్.. టీమ్ ఈవెంట్‌లోనూ ఆశిష్, శశాంక్ కలిసి రజతం గెలిచారు.

# సినిమా న్యూస్

## పెళ్లి వార్తలపై స్పందించిన రష్మిక.. అప్పుడే చెబుతానంటూ కామెంట్




టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న వివాహంపై గత కొన్ని రోజులుగ వాడి వేడి చర్చ నడుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వీరి పెళ్లి జరగనుందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవలే రష్మిక అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించిందన్న సమాచారం బయటకు రావడంతో ఈ రూమర్స్ మరింత వేగం పుంజుకున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరు నటుల తరఫున ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక తన వివాహ వార్తలపై మొదటిసారి స్పందించింది.

రూమర్స్‌ను ఖండించలేనని, ప్రస్తుతం మాత్రం ఏ విషయాన్నీ ధ్రువీకరించలేనని చెప్పింది. తన పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, వివరాలు ఎప్పుడు షేర్ చేసుకోవాలో అనే విషయం తనకే తెలుసని, సరైన సమయానికి అందరితో పంచుకుంటానని రష్మిక స్పష్టం చేసింది. ఇప్పుడే ఏ వివరాలూ చెప్పలేనని రష్మిక చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్-రష్మికలు ఇప్పటి వరకు ఎంగేజ్మెంట్ ఫోటో కాని, అధికారిక అనౌన్స్‌మెంట్ చేయకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది.

ఎప్పుడు అధికారిక సమాచారం వస్తుందోనని నెటిజన్స్ ఆసక్తిగా చూస్తున్నారు. గీత గోవిందంతో హిట్ కాంబినేషన్‌గా నిలిచిన విజయ్-రష్మిక, ఆ తర్వాత డియర్ కామ్రేడ్‌లో కూడా అదే కెమిస్ట్రీని కొనసాగించారు. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో సినిమాకు జోడీగా నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి., రీల్ లైఫ్ కపుల్‌గా ప్రారంభమైన వారి బంధం ఇప్పుడు రియల్ లైఫ్ వరకూ వెళ్తోందన్న ఊహాగానాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై ఎప్పుడు క్లారిటీ ఇస్తారనేది చూడాలి. ఇక రష్మిక కెరియర్ ఇప్పుడు ఫుల్ స్వింగ్‌లో ఉంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ సూపర్ హిట్స్ అందుకుంటుంది. నేషనల్ క్రష్ కాస్త ఇప్పుడు వరల్డ్ క్రష్‌గా మారుతుంది అంటూ ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే పెళ్లి తర్వాత రష్మిక సినిమాలు మానేస్తుందా లేదా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్.

## కొత్త చిక్కులు

### ఆగిపోయిన స్పిరిట్ షూటింగ్ ?




టాలీవుడ్ అగ్ర హీరో ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వరుస సినిమాలతో రెబల్ స్టార్ ప్రభాస్ దూసుకు వెళ్తున్నారు. ప్రస్తుతం స్పిరిట్ సినిమాతో బిజీగా ఉన్నారు ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఈ సినిమా వస్తోంది. ఇటీవల కాలంలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. అయితే ఇంతలోనే స్పిరిట్ షూటింగ్ కు బ్రేక్ ఇచ్చాడు ప్రభాస్. దీనికి ప్రత్యేకమైన కారణాలు ఉన్నాయి. బాహుబలి ది ఎపిక్ స్పెషల్ షో కోసం రెబల్ స్టార్ ప్రభాస్...జపాన్ కు వెళ్లినట్లు తెలుస్తోంది.

డిసెంబర్ 5 జరిగే ప్రీమియర్స్ కు ప్రభాస్ హాజరవుతారని తెలుస్తోంది. డిసెంబర్ 12వ తేదీన ఈ సినిమా జపాన్ లో రిలీజ్ కానుంది. అదే సమయంలో కల్కి 2898 ఏడి ప్రమోషన్ల సమయంలో జపాన్ అభిమానులను కలవలేకపోయాడు రెబల్ స్టార్ ప్రభాస్. అయితే ఆ సినిమా సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు వారిని ఈసారి కలవబోతున్నారట ప్రభాస్. ఈ రెండు కారణాల నేపథ్యంలో స్పిరిట్ సినిమాకు కొత్త చిక్కులు వచ్చినట్లు చెబుతున్నారు. స్పిరిట్ సినిమా షూటింగుకు తాత్కాలిక బ్రేక్ ఇచ్చినట్లు సమాచారం. అయితే ప్రభాస్ లేని సీన్స్ ఈ గ్యాప్ లో ఫినిష్ చేసేందుకు సందీప్ రెడ్డి వంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ సినిమాలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి నటించనున్నారు.

## ఇళయరాజా పాటల వివాదం..

### రూ.50 లక్షలతో మైత్రీ మూవీస్ సెటిల్మెంట్.!



మైత్రీ మూవీ మేకర్స్ సినిమాలలో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా పాటల వినియోగానికి సంబంధించి కొన్నిరోజులుగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వివాదం ఎట్టకేలకు పరిష్కారమైనట్లు తెలుస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ.. తమ సినిమాలైన ‘డ్యూడ్’ మరియు ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ చిత్రాలలో ఇళయరాజా పాటలను ఉపయోగించినందుకు గాను, ఆయనకు రూ.50 లక్షలు చెల్లించడానికి అంగీకరించినట్లు సమాచారం. ఈ చెల్లింపుతో ఆయా సినిమాల్లో ఇళయరాజా సంగీతాన్ని ఉపయోగించడానికి మైత్రీ మూవీస్ సంస్థకు అధికారిక హక్కులు లభించినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మైత్రీ మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.